నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం
10 అక్టోబరు
2024
పేజీలు 8

గుంటూరు పల్నాడు

## అందని ద్రాక్షలా మారిన ఇసుక

- పేరుకే ఉచిత ఇసుక.. కాసులు కట్టినా దొరకని వైనం
- పేరుకే ఆన్లైన్.. జరిగేదంతా ఆఫ్ లైనే
- పలుకుబడి.. పైసలుంటేనే ఇసుక
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు

# ఇసుక బంగారమాయే..

ఉచిత ఇసుక తుస్సుమంది.. గత ప్రభుత్వం వర్షాకాలం అవసరాలకు నిల్వ ఉంచిన ఇసుక డంపులను ఖాళీ చేసిన కూటమి ప్రభుత్వం.. ఆ తర్వాత చేతులెత్తేసింది.. దీంతో ఇసుక లభ్యం కాక పలు భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయి.. ఈ రంగంపై ఆధారపడి బతుకుతున్న వివిధ రంగాల కార్మికులకు పూట గడవడమే కష్టంగా మారింది.. సామాన్యులకు అందుబాటులో లేని ఇసుక.. పెద్దవారికి మాత్రం పుష్కలంగా లభ్యమవుతోంది.. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు దాటినా ఇంతవరకు సమగ్ర విధానం రూపొందించ లేకపోవడంతో.. సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ప్రభుత్వం వెంటనే ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రజలు కోరుతున్నారు..






ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, నేటి దినపత్రిక సూర్య

నిర్మాణరంగంలో అత్యంత ప్రధాన భూమిక పోషించే ముడి పదార్థం.. దీంతోనే అనేక రంగాలు ముడిపడి ఉంటాయి.. అటు నిర్మాణంతో పాటు కార్మిక కర్షక సామాన్యులకు సైతం జీవనాధారం ఈ ఇసుక.. ఈ ఇసుకే ఇప్పుడు అత్యధిక డిమాండ్ అయిపోయింది.. అది ఏ స్థాయిలో అంటే.. ఇసుకే బంగారమవు తుందా అన్నంత స్థాయిలో.. ఓ వైపు ప్రభుత్వం ఇసుక ఉచిత పాలసీని ప్రవేశపెట్టినా.. ఇసుకే బంగారం అయిపోయింది. ఇసుక దొరక్క భవన నిర్మాణ రంగాలు వాటి అనుబంధ విభాగాలు అల్లాడి పోతున్నాయి. ఆయా రంగాలపై ఆధారపడ్డ కార్మికులు కుటుంబాలతో సహా అలమటిస్తున్నాయి. ప్రభుత్వాలు

మిగతా 3లో..

# అమరావతి రైతులకు అండగా నిలిచిన న్యాయవాది లక్ష్మీ నారాయణ

## శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు, ధూళిపాళ్ల నరేంద్ర







గుంటూరు, మేజర్ న్యూస్ : అమరావతి రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం హై కోర్టు న్యాయవాది బీ లక్ష్మీ నారాయణ అవిశ్రాంతంగా కృషి చేసి వారికి అండగా నిలిచారని శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక లక్ష్మీ పురంలో బుధవారం లక్ష్మీ నారాయణ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హై కోర్టు న్యాయవాదిగా లక్ష్మీ నారాయణ నిరంతరం సామాన్యుల న్యాయం కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. అమరావతి రైతుల ప్రతి కష్టంలో ఆయన భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా అనేక పిటిషన్స్ వేశారని తెలిపారు. శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ న్యాయ సహాయం కోసం వచ్చే వారి కోసం కార్యాలయాన్ని ప్రారంభిచడం అభినందించాల్సిన విషయమన్నారు. అమరావతి రైతుల పక్షం వహించి గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని హై కోర్టులో బలంగా వాదనలు వినిపించారని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని రకాలుగా అమరావతి రైతులను ఇబ్బందుల పాలు చేసినా అందరికీ వెన్నుదన్నుగా నిలిచారని వెల్లడించారు. సీ ఆర్ డీ ఏ రద్దు, రాజధానిలో పేదలకు ఇళ్ల పట్టాల మంజూరు పేరుతో ప్రభుత్వం ఆడిన నాటకాన్ని కోర్టులో బహిర్గతం చేసి రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. న్యాయవాది లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ న్యాయం వైపు నిలబడడమే తన లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం అమరావతి రైతులకు చేసిన అన్యాయాన్ని హైకోర్టులో ప్రశ్నించానని తెలిపారు. ఈ విషయంలో అధికార పక్షం ఒత్తిళ్లను లెక్క చేయకుండా ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టినట్లు చెప్పారు. అమరావతి రైతులకు న్యాయం కోసం చివరి వరకు అండగా ఉండి పోరాడినట్లు వెల్లడించారు. నాయకులు చుక్కపల్లి రమేష్, న్యాయవాదులు ఇతర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## వరద సాయంపై నీలి మీడియా ఫేక్ ప్రచారం

- రూ..203 కోట్ల సాయంలో రూ.534 కోట్లు దోచుకున్నారంటూ దుష్ప్రచారం
- అబద్ధాలు చెప్పడంలో రావెవ్వరూ జగన్ రెడ్డికి సాటి
- మన్నవ మోహనకృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య : విజయవాడ వరద సాయంపై వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అతని ముఠా, నీలి మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ పిలుపునిచ్చారు. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా రూ.203 కోట్ల మేర సాయం చేస్తే అందులో రూ.534 కోట్ల దోపిడి జరిగిందని జగన్‌రెడ్డి అతని ముఠా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. వరద సాయంపై వైసీపీ చర్చకు రావాలని మోహనకృష్ణ సవాల్ చేశారు. ఈ మేరకు బుధవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మోహనకృష్ణ మాట్లాడుతూ... "నష్టపోయిన కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ద్వారా ఖర్చు చేసిన మొత్తం వరద సాయం విలువ రూ.139.75 కోట్లు... సివిల్ సప్లయీస్ వారు అదనంగా రూ.63.60 కోట్ల విలువైన బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. మొత్తంగా కలిపి రాష్ట్ర ప్రభుత్వం రూ.203.3 వరదసాయంగా ఖర్చు చేయడం జరిగింది. కానీ వైసీపీ నీలిమీడియా పత్రికలో మాత్రం రూ.534 కోట్లు బొక్కేశారంటూ విష ప్రచారం చేస్తుంది. ఫుడ్ ప్యాకెట్ల కోసం రూ.57.45 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఒక్కొక్క ప్యాకెట్కు రూ.50 చొప్పున 1,14,90,410 ప్యాకెట్లకు ప్రభుత్వం చెల్లించింది. అయితే తప్పుడు పత్రిక సాక్షిలో రూ.368 కోట్లు అని రోత రాతలు రాశారు. తాగునీటి బాటిళ్ల కోసం 500 ఎంఎల్ బాటిల్స్ 80 లక్షలు సరఫరా చేశాం.. ఒక్కొక్క బాటిల్ రూ.7 చొప్పున రూ.5.60 కోట్లు ఖర్చు పెట్టారు. లీటర్

మిగతా 3లో..

## సరస్వతీ దేవిగా శ్రీ భ్రమరాంబ అమ్మవారి దర్శనం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా నవరాత్రుల 7రోజు మూలా నక్షత్రం పర్వదినమున శ్రీ సరస్వతీదేవి అలంకార ములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించినారు. నవరాత్రులు పర్వదిన ములలో వివిధ ప్రత్యేక అలంకారములలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉభయదాతలు శ్రీ స్వామి వారి ప్రత్యేక అభిషేకము, అమ్మవారి కుంకుమ పూజలలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవములలో భాగముగా ఉదయం బుధవారము గం. 5.00 సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య, ప్రాశన, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు తదితర పూజలు అర్చకస్వాములు నిర్వహించినారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చనలు, గం. 6.00లకు హారతులు, ఆలయ ప్రదక్షిణ, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినవి. సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా శ్రీ సప్తస్వర సంగీత ఆకాడమీ, నందిగామ వారిచే భక్తిరంజని, శ్రీమతి రామరాజు లక్ష్మీగారు, గుంటూరు వారిచే వీణా వాయిద్యము, మంజునాథ డాన్స్ ఆకాడమీ, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యం, జి. రామబ్రహ్మారెడ్డి, గుంటూరు వారిచే సత్య హరిశ్చంద్ర నాటకం నుండి అడవి సీను, వారణాసి సీను, కాటిసీను కార్యక్రమములు జరిగినవి. దసరా నవరాత్రులలో గురువారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ దుర్గాదేవి రూపములో భక్తులను అనుగ్రహిస్తారని కావున భక్తులు దేవస్థానమునకు విచ్చేసి శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకొని అమ్మ వారి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ విజ్ఞప్తి చేసినారు.

## దూరవిద్యలో 10 సైన్స్ కోర్సులకు యుజిసి డెబ్ అనుమతి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని రాజధాని వర్సిటీ గా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. సైన్స్ కోర్సులు చదవాలని ఆకాంక్షతో ఉన్న ఉద్యోగులు, గృహిణులు, విద్యార్థుల కు సువర్ణ అవకాశం లభించింది. విద్యాభివృద్ధికి అనుగుణంగా వర్సిటీ యాజమాన్యం తగు ప్రయత్నాలు చేపట్టింది. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యు జి సి), పరిధిలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) కు సైన్స్ కోర్సుల కొనసాగింపు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను పరిశీలించిన డెబ్ తాజాగా 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 10 సైన్స్ కోర్సులకు అనుమతిఇచ్చారు. అందులో ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సైన్స్, సైకాలజీ, స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, బోటనీ కోర్సులకు అనుమతులు లభించాయి. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవచ్చు అని వెల్లడించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర రావు, రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి .రామచంద్రన్, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్ లు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో కు కృతజ్ఞతలు తెలిపారు. సైన్స్ కోర్సుల అనుమతి కోసం కృషిచేసిన దూర విద్య కేంద్ర డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు అభినందించారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో దసరా వేడుకలు



**లాలుపురం(గుంటూరు రూరల్)మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం జనసేన పార్టీ కార్యాలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం సరస్వతి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు. ప్రతిరోజు ప్రత్యేక అలంకారాలతో పాటుగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు కాటూరి శ్రీనివాసరావు మాస్టారు తెలిపారు. భక్తులకు ప్రతిరోజు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.



## అమ్మవారికి విశేష పూజలు

**జొన్నలగడ్డ (గుంటూరు రూరల్) మేజర్ న్యూస్:** గుంటూరు మండలం జొన్నలగడ్డ గ్రామంలో దసరా శరన్నవరాత్రులు భాగంగా ట్రాన్స్ఫార్మర్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన అమ్మవారికి మూలా నక్షత్రం సందర్భంగా మహా చండీయాగం నిర్వహించారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ వంగా నవీన్ రెడ్డి, వంగా తిరుమల రెడ్డి, కొండా శివరామిరెడ్డి, కొండ అశోక్ వర్ధన్ రెడ్డి, కొండా నాగిరెడ్డి దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంచారు. సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది. ఈనెల 13వ తేదీ ఆదివారం సాయంత్రం 108 అఖండ దీపలతో గొప్ప గ్రామఉత్సవం నిర్వహించనున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు

# సరస్వతీ నమస్తుభ్యం



**గుంటూరు( సాంస్కృతికం) మేజర్ న్యూస్** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 7 వ రోజు బుధ వారం నగరంలోని పలు ఆలయాలలో అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరణ నిర్వహించారు విద్యుత్ దీప కాంతుల నడుమ అమ్మవారి అలంకరణ దేదీప్యంగా భక్తులకు దర్శనమిచ్చింది . స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయ%శీ%లో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అర్చనలు, శ్రీ సరస్వతీ దేవిగా అలంకరణ జరిగాయి. గణపతి పూజ, కుమారి పూజ, సువాసి పూజ, సుహాసినిచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన, కుమార్ 500 మంది విద్యార్థులకు సరస్వతి దేవి పూజలు, వేద సభ జరిగింది. కార్యక్రమాలను ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు శ్యాంసుందర్లు పర్యవేక్షించారు. స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విశేషఅభిషేకాలు, అర్చనలు అమ్మవారికి శ్రీ సరస్వతి దేవిగా అలంకరణ చేశారు. దాదాపు 500 మంది విద్యార్థులకు సరస్వతి దేవి పూజలు, నారాయణ ప్రసాదాచార్య స్వామి చే సరస్వతి వైభవం పై ఆధ్యాత్మిక ప్రసంగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానంలో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సుహాసినిలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవిగా అలంకరణ చేశారు రారా 300 మంది విద్యార్థులు సరస్వతి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు య డ్లపాటి అశోక్ కుమార్ పర్యవేక్షించారు. స్థానిక మారుతీ నగర్ మారుతీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గోపూజ,సువాసిని పూజ అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవిగా అలంకరించారు. దాదాపు 300 మంది విద్యార్థులచే సరస్వతి పూజలు నిర్వహించారు.పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానిక అరండల్ పేట అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం అమ్మవారిని శ్రీ సరస్వతి దేవిగా అలంకరించారు సుహాసినిలచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు మద్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా పీఠాధిపతి భాగ్యయ్య 8వ వార్షికోత్సవ వేడుకలు




గుంటూరు సిటీ మేజర్ న్యూస్ గుంటూరులోని పాదువాపురి ఆంథోని పుణ్యక్షేత్రంలో మేత్రాసన పీఠాధిపతులు చిన్న బత్తిన భాగ్యయ్య పీఠాధిపతులుగా అభిషేక్తులై 8 వసంతాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్యక్షేత్ర విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ కొచ్చర్ల జ్యోతి రాజు మాట్లాడుతూ అద్భుతల పుణ్యక్షేత్రంలో సుందర మందిరాల తో అశేష జనావాహికం మధ్య పీఠాధిపతుల వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుంటూరు మేత్రాసన పీఠాధిపతులుగా నాటి అపోస్తలిక్ నన్షియో పినాచియో పవిత్ర హస్తాలమీదుగా అభిశక్తులై నేటికీ 8 వసంతాలు పూర్తయ్యాయన్నారు ఈనాటి దివ్య పూజా బలిలో మధుర క్రైస్తవ పూజా బలి గీతాలను ఆలపించి సుమధుర సంగీత నాదాలతో ఆధ్యాత్మిక ఘనమృతాన్ని అందిస్తున్న ఫాదర్స్ కిషోర్, రాజేష్ విచారణ గాయని గాయక బృందానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీత భాగ్యయ్య మాట్లాడుతూ 8 వసంతాలు పూర్తి చేసుకోవటంలో పీఠంలోని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా ఈరోజుటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రధాన భూమిక పోషించిన నెల్లూరు మేత్రాసన పీఠాధిపతులు మహాగణ మోస్ట్ హై రైట్ రెవరెండ్ మోజేష్ డి ప్రకాశం, డిడి , విజయవాడ మేత్రా సేన పీఠాధిపతులు మహాగణ మోస్ట్ హై రైట్ రెవరెండ్ డాక్టర్ తెలగ తోటి జోసెఫ్ రాజారావు, నల్గొండ మేత్రాసన పీఠాధిపతులు మహాగణ మోస్ట్ హైలెట్ డాక్టర్ ధర్మానకుమార్, నల్గొండ మేత్రాసన విశ్రాంతి పీఠాధిపతులు మహాగణ మోస్ట్ హై రైట్ డాక్టర్ గోవింద జ్యోజి, గురువులు కన్యాస్త్రీలు, అసంఖ్యాక భక్తులు విశ్వాసులకు, పుణ్యక్షేత్ర విచారణ గురువులు, రెక్టర్ రెవరెండ్ ఫాదర్ కొచ్చర్ల జ్యోతి రాజు, సహాయకు గురువులు రెవరెండ్ ఫాదర్ నంది పాము రాజేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



- జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ప్రారంభించిన శాప్ చైర్మన్ రవి నాయుడు
- రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న 14 పురుషులు, 14 మహిళ జట్లు
- ఫైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో 12వ తేదీ వరకు కబడ్డీ లీగ్

**మంగళగిరి మేజర్ న్యూస్:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలను శాప్ చైర్మన్ రవి నాయుడు జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి క్రీడాకారుల నుంచి మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకోని కొంత సేపు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నాలుగు రోజుల పాటు నిర్వహించే పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 14 పురుషుల జట్లు, 14 మహిళ జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున క్రీడాపోటీలు నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ అనేక క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో రానున్న ఐదేళ్లలో క్రీడాకారులను, కోచ్‌లను ప్రోత్సహించి ఏపీని క్రీడల్లో అగ్రస్థానంలో నిలబెడతామన్నారు. పెండింగ్ లో ఉన్న స్టేడియంలను పూర్తి చేస్తామని చెప్పారు. త్వరలో స్పోర్ట్స్ పాలసీ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఏపీలో అంతర్జాతీయ క్రీడలను నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం దృఢ సంకల్పంతో ఉన్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం యువత కోసం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. కీడాకారులను ప్రోత్సహించకపోగా క్రీడాకారులు అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన స్టేడియంలను తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కబడ్డీ పోటీలకు ఈవెంట్ స్పాన్సర్ మురళీకృష్ణ యార్లగడ్డ (మార్కోరోస్) కాగా పోటీలలో గెలుపొందిన పురుషుల జట్లకు ప్రథమ బహుమతి కింద లక్ష రూపాయలను జవ్వాది కిరణ్ చంద్, ద్వితీయ బహుమతి కింద రూ 75 వేలను నందం అబద్దయ్య, తృతీయ బహుమతి కింద రూ. 50 వేలు నగదును గద్దె శ్రీనివాస్, జంపాల సుబ్బారావు నగదు బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళల జట్లకు ప్రథమ బహుమతి కింద లక్ష రూపాయలను ఆవల రవికిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ 75 వేలను మంగళగిరి రోటరి క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, తృతీయ బహుమతి కింద రూ. 50 వేలు నగదును గుడూరు వెంకట్రావు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పేద ప్రజలకు బాసటగా ఉంటా: ఎమ్మెల్యే గళ్ళ మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సహాయం కోరి తన కార్యాలయం కు వచ్చే పేదలకు ఎమ్మెల్యే గళ్ళ మాధవి బాసటగా నిలుస్తున్నారు.బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.గుంటూరుకు చెందిన తురగ వెంకట పిచ్చయ్య కుమారుడు కరుణ్ కుమార్ కు రెండు కిడ్నీలు పాడయిపోయాయి. హృద్రోగ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ బాలునికి వైద్య ఖర్చులు భరించలేకపోతున్నాం అని, తమ కుమార్తునికి ప్రభుత్వము నుండి వచ్చే పెన్షన్ ను కొత్తది మంజూరు చేయించి తమ కుటుంబాన్ని ఆదుకోవల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే గల్లా మాధవి సానుకూలంగా స్పందించి ఖచితంగా ఆదుకుంటామని హమినిచ్చారు.

**వినికిడి,మూగ క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేత**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గమునకు చెందిన వేణు సిలివేరు,సుబ్రహ్మణ్యంలు వినికిడి,మూగ క్రీడాకారులు వీరు బీహార్ రాష్ట్రం పాట్నాలో అక్టోబర్ 13 నుండి 19వరకు జరిగే "ఇండియన్ డెఫ్ (వినికిడి) క్రికెట్ అసోసియేషన్ ఎనిమిదవ టి-20 సెలెక్ట్ అయ్యారు.ఆ పోటిలలో పాల్గొనేందుకు తీవ్ర ఆర్థిక కష్టాలు ఉన్నందు వలన తమకు ఆర్థిక సహాయం కోసం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి దృష్టికి తీసుకొని రాగా ప్రతిభకు ఆర్థిక కష్టాలు కారణం కాకూడదని తన వంతుగా రూ. 10,000/- రూపాయల చెక్కును బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారికి అందజేసారు.

## వరద సాయంపై నీలి మీడియా ఫేక్ ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

వాటర్ బాటిళ్లు మొత్తం 43,25,796 పంపిణీ చేయగా ఒక్కొక్క వాటర్ బాటిల్ ఖర్చు రూ.13లు చొప్పున రూ.5.62 కోట్లు ఖర్చయింది. 500 ఎంఎల్, లీటర్ వాటర్ బాటిళ్లకు ఖర్చు పెట్టింది రూ.11.22 కోట్లయితే.. నీలి మిడియాలో రూ.26 కోట్లు మింగేశారంటూ రాశారు. అలాగే శానిటేషన్ కు అసలు ఖర్చు చేసింది రూ.18.34 కోట్లు అయితే రూ.51 కోట్లు దోచేశారని విషప్రచారం చేస్తున్నారు. అగ్గిపెట్టలకు, కొవ్వొత్తులకు కోసం రూ.23 కోట్లు దోచుకున్నారని ప్రచారం చేయడం దుర్మార్గం. ఎప్పుడైనా ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిందిపోయి దుష్ప్రచారం చేయడమా? వరదలప్పుడు జగన్‌రెడ్డి రూ. కోటి సాయం ప్రకటించి కనీసం వెయ్యి రూపాయలన్నా ఇవ్వలేదు. వేల కోట్లు దిగమింగి ఊరుకో ప్యాలెస్ కట్టుకున్న జగన్... కోటి రూపాయలు వ్యక్తిగతంగా కాకుండా పార్టీ తరపున ఇస్తానన్న సాయం కూడా ఇంత వరకు ప్రభుత్వానికి జమచేయలేదు. వరద సాయం పేరుతో కూడా జగన్ తన పార్టీ నేతల వద్ద వసూళ్లు చేశాడు. ప్రభుత్వం దగ్గరకు వచ్చిన ప్రతి రూపాయి ప్రతిరోజూ పత్రికలకు ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం. ఏ సాయం చేయకపోగా జగన్ రెడ్డి మాత్రం సాయం చేసేవారిపై విషపు రాతలు రాయిస్తూ దుష్ప్రచారానికి తెరతీశారు. వాస్తవాలు ప్రజలకు తెలియజేయడానికి ఎంత ఖర్చు పెట్టింది.. ఎంతసాయం చేశామో వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నాం. రాష్ట్రంలో తన కోటలకు బీటలు వారబోతున్నాయని, కనుమరుగుకు చేరువవుతున్నానని గ్రహిస్తున్న జగన్ రెడ్డి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అందుకే కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం, విషం చిమ్మడం, లేనిది ఉన్నట్లు.. ఉన్నది లేనట్లు అబద్ధాలు చెప్పడంలో రారెవ్వరూ తనకు సాటి అని నిరూపిస్తున్నారు. అహంకార, నిరంకుశ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ప్రజల చేతిలో ఘోర ఓటమి చెంది కూడా తనది ప్రజామోద పాలన అంటూ అబద్ధాలు చెప్పడానికి జగన్‌రెడ్డి వెనుకాడటం లేదు. అబద్ధం చెబితే అన్నం పుట్టదేమోకానీ ఓట్లు మాత్రం పడి తీరతాయనే సూక్ష్మాన్ని జగన్‌రెడ్డి గుర్తించాడు. అందుకే నోరు తెరిచి నిజం చెప్పడం తెలియని ఆయన అనర్గళంగా అబద్ధాలు చెబుతూ ప్రజలను వంచిస్తున్నారు. జగన్ రెడ్డి ముఠా చేస్తున్న దుష్ప్రచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి". అని మోహనకృష్ణ కోరారు.

## సరస్వతీదేవి సేవలో నాదెండ్ల



**తెనాలి టౌన్ న్యూస్:** దేవీ నవరాత్రుల్లో భాగంగా, అమ్మవారికి, ప్రీతికరమైన మూలా నక్షత్రం సందర్భముగా, సరస్వతీ దేవీ అవతారం లో అమ్మ వారిని దర్శించుకోవటం ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగ దారుల వ్యవహారాల శాఖ. మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.బుధవారం తెనాలి మండలం నందివెలుగు గ్రామంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రుల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు మంత్రికి, వేద మంత్రోచాలతో స్వాగతం పలికారు. మంత్రి వెంట పలువురు కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

## క్రికెట్ లో ఎన్నారై విద్యార్థుల ప్రతిభ



**మంగళగిరి మేజర్ న్యూస్:** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం , నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎస్వీ వైద్య కళాశాల ఆవరణలో నిర్వహించిన పీజీ వైద్య విద్యార్థుల రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో తుది పోరులో మూడో స్థానంలో ఎన్నారై మెడికల్ కళాశాల నిలిచినట్టు పీడీ గురునాథం బుధవారం తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ గా ఎన్ఆర్ఐ వైద్య కళాశాల పీజీ విద్యార్థి డాక్టర్ వినీత్ నిలిచారు. గెలుపొందిన విద్యార్థులందరికీ ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు అభినందించి, వారికి లక్ష రూపాయల ప్రోత్సాహక నగదు ప్రకటించారు. క్రీడలు మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ ,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ,ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ వెంకటేశ్వర రావు , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీ ఆస్తుల పరిరక్షణ కు చర్యలు... చైర్మన్ క్రిష్టీనా



**గుంటూరు మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా వెల్లడించారు సత్తెనపల్లిలో బుధవారం స్థల దాత కట్టమూరి నరసింహారావు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ ప్రాంగణానికి శిలాఫలకాన్ని స్థానిక శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ తో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో 2500 ఎకరాల జిల్లా పరిషత్తు భూములు ఉన్నాయని వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని తెలిపారు గతంలో ఒక శాసనసభ్యుడు సత్తెనపల్లి లో ఉన్న స్థలాన్ని ఆక్రమించాలని చేసిన ప్రయత్నాన్ని తాను ఎదుర్కొన్నానని వెల్లడించారు ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా పరిషత్ భూములు కాపాడుతామని చెప్పారు ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని తెలిపారు స్థానిక శాసనసభ్యుడు కన్న లక్ష్మీనారాయణ సహకారంతో భూముల పరిరక్షణతో పాటు అభివృద్ధి చేస్తామని తెలిపారు దివంగత మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మూడు కోట్ల ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్ లో నిర్మించారని తెలిపారు కాగా మరో 30 లక్షలు గెస్ట్ హౌస్ కు కేటాయించాలని శాసనసభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ తెలుపగా త్వరగా ప్రతిపాదనలు తయారు చేయాలని జడ్పీ చైర్మన్ అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఎలిమినేటి రామస్వామి డి ఈ శేఖర్ బాబు అధికారులు పాల్గొన్నారు

## అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతి కం) మేజర్ న్యూస్:** స్థానిక ఆర్ అగ్రహారం గీతా మందిరంలో స్వరరాగ సుధ ఆధ్వర్యంలో బుధవారం దసరా మహో త్సవాల సందర్భంగా జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయనీ గాయకులు కేవీ సాయిబాబా శర్మ,కృష్ణకుమారి బృందం తమ గాత్రధారణ లో పలు భక్తి గీతాలనుశ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ తబలాపై షణ్ముఖ శర్మ వాద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రత్న ప్రసాదు బృందం కళాకారులను ఘనంగా సత్కరించారు.

## ఇసుక బంగారమాయే..!

(మొదటిపేజీ తరువాయి)

పాలసీలను ప్రకటించినా, అమలు చేయడంలో.. క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ వైఫల్యాల మూలంగా ఇప్పుడు ఉమ్మడి గుంటూరు జిల్లా లోఇసుక కొండెక్కి కూర్చుంది.ఇసుక విధానం అక్రమార్కులకు కనక వర్షం కురిపిస్తుండగా.. సామాన్యులకు నిర్మాణ రంగానికి చుక్కలు చూపుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే సామాన్యుడి జీవితాన్ని కకావికలం చేస్తోంది.

**పలుకుబడి.. పైసలుంటేనే ఇసుక...** నిర్మాణ రంగంలో ప్రధాన భూమిక పోషించే ఇసుక అందుబాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలలో ఇప్పుడు గగనమైంది. ఈ ఇసుక కొంతమంది నేతలకు కోట్లు కురిపిస్తుండగా.. నిర్మాణ రంగంలో ఉన్న వారికి మాత్రం నిద్రాహారాలు లేకుండా నానా పాట్లు పడేలా చేస్తుంది. ఇక ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇసుక రేవులు ప్రభుత్వ విధానాలు చేతలకు, క్షేత్రస్థాయి అమలకు కనీస వంతన ఉండటం లేదు. పలుకుబడి కలిగిన వారు కొందరు ప్రజాప్రతినిధుల అండదండలతో ఇసుకను కొల్లగొట్టుకుంటుండగా.. రాజ మార్గంలో ప్రభుత్వ విధానం ప్రకారం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మైనింగ్ శాఖ మొండి చేయి చూపుతోంది. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా తయారైంది ఉమ్మడి గుంటలు ఇసుక పంపిణీ విధానం. ఎక్కడికి అక్కడ పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యం ఆన్లైన్ విధానంలో కొట్టొచ్చినట్లు కనబడుతోంది. ఈ విచ్చలవిడి అక్రమాలు సామాన్యులకు నిర్మాణ రంగంలో ఉన్న వారికి పెను శాపంగా మారుతున్నాయి.

**ట్రక్కు రూ.10వేలు పైమాటే..** ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఇసుక ఆన్లైన్ లో కంటే ఆఫ్ లైన్లోనే ఎక్కువగా దొరుకుతుంది. కొన్ని ప్రాంతాలలో నిత్యం రోడ్డు వెంబడి ట్రక్కులలో ఇసుక చీకటి దందా అధికారులు, పాలకులు చూస్తుండగానే సాగుతోంది. ఇక ట్రక్కు రూ.10వేలు పైమాటే.. అదే టిప్పర్ అయితే ఏకంగా రూ.30 వేలు అంటున్నారు. దీంతో ఇసుక కంటే బంగారమే చౌకగా దొరుకుతుంది అంటున్నారు ప్రజలు.

## ప్రతిభకు పట్టాభిషేకం 'మా- ఎపీ' అధ్యక్షుడు దిలీప్ రాజా



**తెనాలి మేజర్ న్యూస్:** భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నుండి ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును ప్రముఖ బెంగాలీ నటుడు మిథున్ చక్రవర్తి మంగళ వారం అందుకోవడం ప్రతిభకు పట్టాభిషేకం చేసినట్లేనని మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా వ్యాఖ్యానించారు .స్థానిక 'మా - ఏపి' కార్యాలయంలో బుధవారం జరిగిన 'మా- ఏపి' కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న సినిమాకళాకారులు అందరు ఓకే కుటుంబ సభ్యులన్నారు.ఇదే ప్రేరణతో 2025 ఆస్కార్ బరిలో భారతీయ సినిమా సత్తాను చూపగలరనే ఆత్మవిశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికే 'కల్కి..యానిమల్..తంగ లాన్..జిగ్రా..దేవర..సినిమాలు పోటీలోనే ఉన్నాయని దిలీప్ రాజా తెలిపారు.దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత మిథున్ చక్రవర్తి బెంగాలీ,ఒడియా,భోజ్‌పురి,తెలుగు భాషల్లో 350 సినిమాల్లో నటించిగా 'తహదేర్ కథ(1992),స్వామి వివేకానంద (1998) సినీమాల ద్వారా రెండు పర్యాయాలు గతంలో జాతీయ అవార్డులు అందుకున్నారని ఆయన తెలిపారు. 1976 లో మృలాల్ సేన్ దర్శకత్వంలో మిథున్ నటించిన తొలిచిత్రం ' మృగయ'కు ఉత్తమ నటుడు అవార్డు వచ్చిందని దిలీప్ రాజా పేర్కొన్నారు. ఈ సందర్భముగా మిథున్ చక్రవర్తి కి "మా - ఏపి" అభినందనలు తెలుపుతుందన్నారు.

## జిల్లాలలో క్షేత్ర పర్యటనలు చేపట్టాలి



**గుంటూరు సిటి మేజర్ న్యూస్ :** గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుతము వారు పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేయబడిన కార్యక్రమాలు కార్యక్రమాలకు సంబంధించిన సాధారణ పర్యవేక్షణ 2024-2025 సంవత్సరానికి (దశ-1) నిర్వహించుటకు నిర్ణయించినది. అందులో భాగముగా జాతీయ స్థాయి పర్యవేక్షకులు ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రము లోని వివిధ జిల్లాలలో క్షేత్ర పర్యటనలు చేపట్టాలని జిల్లాకు డిప్యూట్ చేయబడిన సూర్యకాంత ప్రధాన్, ప్రిన్సిపల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, అశోక్ కుమార్ సాహూ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరు ఆధ్వర్యములో పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఏ, ఇతర సంబందిత శాఖల అధికారులతో సమావేశమై ఈ నెల 09వ తేదీ నుండిఅక్టోబర్ 16వ తేదీ వరకు గుంటూరు జిల్లా పరిధిలో నిర్ణయించిన మేడికొండూరు, పెదకాకాని, పెదనందిపాడు, ఫిరంగిపురం మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలైన మేడికొండూరు, మంగళగిరిపాడు, పెదకాకాని (శాగి) GP), తంగెళ్ళమూడి, అగతవరప్పాడు, పుసులూరు, పెదనందిపాడు, రేపూడి, మేరికపూడి (శాగి జిపి), శిరంగిపాలెం లలో పర్యవేక్షించుటకు నిర్ణయించినట్లు కలెక్టరు తెలిపారు. నిర్ణయించిన గ్రామ పంచాయతీలలో పర్యటించి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుతము చేత అమలగుచున్న వివిధ కార్యక్రమములకు చెందిన లబ్ది దారులతో మాట్లాడతారు, ఇతర రికార్డులు తనిఖి చేస్తారని పేర్కొన్నారు.

నేటి దిన పత్రిక సూర్య


## పలు దేవాలయాలను దర్శించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టణంలోని పలుదేవాలయాలను దర్శించారు. పురాతన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన పట్టణంలోని పాతురు శివాలయంతోపాటు మల్లమ్మ సెంటర్లోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయాలను దర్శించి లక్ష్మీ దేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ పురస్కరించుకొని నరసరావుపేట నియోజకవర్గంలోని వ్యాపారస్తులు, రైతులు, రైతు కూలీలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని అమ్మ వారిని కోరుకున్నానన్నారు. అయన వెంట వైస్సార్సీపీ నాయకులు మిట్టపల్లి రమేష్, కార్యకర్తలు వున్నారు.

## ఏపీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవిందబాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి పట్టణంలో కెనరా బ్యాంకు సమీపంలోని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసింహారావు నూతన కార్యాల యాన్ని బుధవారం నరసరావు పేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు ఆ నియోజ కవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్నా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత అధికార పార్టీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నియోజకవర్గంలో కీలకమైన సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు షేక్ యాలవర్తిపాటి జైబూన్ బి, జెడ్పిటిసి సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ లు స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో చేరారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు పార్టీలో చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కన్నా వివరించారు. బుధవారం ఆయన కార్యాలయం కార్యక్రమంలో వీరందరికీ పసుపు కండు వాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో వున్న నియోజకవర్గ పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## 600 మంది బాలికలతో కుంకుమ పూజ

**వినుకొండ మేజర్ న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్ర మహెూత్సవంలో ఏడవ రోజు





బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు 20 లక్షల రూపాయలు డబ్బులతో లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు అనుగ్రహిస్తున్నదనీ, కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు అన్నారు. సతీసమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఆయన మాట్లాడుతూ అమ్మవారి పట్టు వస్త్రాలు అందించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటలకు 54 జిలకర సములతో నగరోత్సవము, జగద్గురు పీఠం వినుకొండ వారిచే వేద పట్టణం తదుపరి వెయ్యి మంది మహిళలచే లక్ష కుంకుమార్చన తదుపరి దంపతులచే కుంకుమ పూజలు తీర్థ ప్రసాద వినియోగము మంగళహారతి సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ గణపతి శ్రీ మహా చండీ హెూమము దంపతులచే నిర్వహించారు. కుమారి పూజ సువాసిని పూజ హెూమంలో కూర్చున్న దంపతులకు వేద ఆశీర్వచనము శేష వస్త్రము తీర్థ ప్రసాద వినియోగం రాత్రి 8గంటలకు అమ్మవారికి నవరాత్రులలో విశేషంగా ప్రాధాన్యమిస్తూ అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించబడినది. పట్టణ ఆర్యవైశ్య సంఘం వినుకొండ పాలక మండల సభ్యులు బిత్తింటి కృష్ణ ఆంజనేయులు, నేరెళ్ల వెంకట పాపారావు, పెనుగొండ రమేషు, పెండేలా శ్రీనివాసరావు, కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు , కోట వెంకట ప్రకాష్ బాబు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రభుత్వ యంత్రాంగం శంకరన్ అడుగుజాడల్లో నడవాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ యంత్రాంగం నిస్వార్ధంగా, నిజాయితీగా, పేదల పక్షపాతిగా కృషి చేసిన ప్రజల అధికారిగా మన్నలను పొందిన కీర్తిశేషులు ఎస్ఆర్ శంకరన్ అడుగుజాడల్లో నడవాలని విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పివి రమేష్ పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ రాత్రి గుంటూరులోని జన చైతన్య వేదిక హాల్లో జరిగిన కీర్తిశేషులు ఎస్ఆర్ శంకరన్ 14 వ వర్ధంతి సభకు డాక్టర్ పివి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ పివి రమేష్ ప్రసంగిస్తూ ఎస్ఆర్ శంకరన్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయక మన్నారు ఆంధ్రప్రదేశ్ లో దళితులు, గిరిజనులు, పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అన్నారు. దేశవ్యాప్తంగా ఆహార హక్కు చట్టం అమలు, వెట్టిచాకిరి నిర్మూలన చట్టం, జోగిని వ్యవస్థ నిర్మూలన, బొగ్గు గనుల జాతీయకరణ, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం,పేదలకు అసైన్డ్ భూముల కేటాయింపు, దళితులు గిరిజనులకు ఉప ప్రణాళిక అమలు,హాస్టల్స్ ఏర్పాటు, గిరిజన ప్రాంతాలలో ఐటీడీఏ ఏర్పాటులలో ఎస్ఆర్ శంకరన్ కృషి అద్వితీయమన్నారు. ప్రభుత్వం పేదలకు అందించిన అసైన్డ్ భూములను అమ్ముకోరాదని వారి వారసులు అనుభవించుకునే హక్కు మాత్రమే ఉండాలని ఎస్ఆర్ శంకరన్ హక్కు కల్పించి వారికి భద్రతను



అందిస్తే వైకాపా ప్రభుత్వం అసైన్డ్ భూములను అమ్ముకునే విధంగా చట్టం చేయడం దుర్మార్గమన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ ఎస్ఆర్ శంకరన్ జీవించినంత కాలం బడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన ధన్యజీవి అన్నారు. భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్ అవార్డును తిరస్కరించినారని గుర్తు చేశారు. పౌర స్పందన కమిటీని ఏర్పాటు చేసి మావోయిస్టులకు ప్రభుత్వానికి మధ్య చర్చలకు అవకాశం కల్పించినారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో భూస్కాంస్కరణల అమలులో క్రియాశీలక పాత్ర పోషించినారన్నారు. తనకు లభించిన వేతనము మరియు పెన్షన్లు అత్యధిక భాగం పేద విద్యార్థుల విద్య కోసం కేటాయించిన మహనీయుడని తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ఎస్. ఆర్ శంకరన్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం, మద్య వ్యతిరేక ఉద్యమంలో

### డాక్టర్ పివి రమేష్ విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ

కృషి చేసినామని గుర్తు చేసుకున్నారు. తమిళ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఎస్ ఆర్ శంకరన్ ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ నిరుపేదల పాలన ప్రజాపాలనగా భావించి కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ ఆర్ శంకరన్ చేసిన త్యాగాలను,నిస్వార్ధ సేవలను గుర్తించి నూతనప్రభుత్వ పథకానికి, రాజధాని లో నిర్మించే నూతన ప్రభుత్వ భవనానికి ఎస్ ఆర్ శంకరన్ పేరు పెట్టాలని, రాజధాని లో ఎస్ ఆర్ శంకరన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ ఆర్ శంకరన్ జీవితాన్ని రోల్ మోడల్ గా భావించి పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వ యంత్రాంగం పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పి. రామచంద్రరాజు, ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ మానవతా చైర్మన్ పావులూరి రమేష్,జనవిజ్ఞాన వేదిక నేత ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో కీర్తిశేషులు ఎస్ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## మూడేళ్లుగా ఐసిఐసిఐ బ్యాంకులో అవకతవకలు ఎందుకు పసిగట్టలేదు?: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఐసీఐసీఐ బ్యాంకుల్లో మూడేళ్లుగా భారీ ఎత్తున గోల్‌మాల్ జరుగుతున్న యాజమాన్యం, ఉన్న తాధికారులు ఎందుకు పసిగట్టలేక పోయారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. జరిగిన అక్రమల్లో స్థానిక బ్రాంచి సిబ్బంది ప్రమేయ ఉన్నట్లు కనిపిస్తోందని, సెప్టెంబర్‌లో కూడా డిపాజిట్లు గల్లంతు ఘటనే అందుకు నిదర్శనం అన్నారు. ఇది పూర్తిగా బ్యాంకు వైఫల్యంగానే కనిపిస్తున్న నేపథ్యంలో ఎట్టిపరిస్థితుల్లో బాధితు లు ఎవరికి అన్యాయం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కొన్నిరోజులుగా తీవ్ర వివాదంలో ఉన్న చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకును బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. బ్యాంకు మేనేజర్ మోసానికి రోడ్డునపడ్డ బాధితులు, బ్యాంకు సిబ్బంది మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆయన మేనేజర్, గోల్డ్ అప్రైజర్ మోసానికి ఖాతాదారులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ బ్రాంచ్‌ల్లో అవకతవకలు జరిగాయన్నారు. 3ఏళ్ల క్రితం చిలకలూరిపేట నుంచి బదిలీ అయినా ఈ సెప్టెంబర్ 23న ఒక ఎన్నారైకి సంబంధించిన రూ. 10 లక్షలు



డిపాజిట్‌ను మా జీ మేనేజర్ తీసుకుని వెళ్లడం విస్మయం కలిగిస్తోందన్నారు. ఎన్ఆర్ఐలతో పాటు పెళ్లిళ్లు, ఇళ్లు, ఇతర అవసరాలకు దాచిపెట్టుకున్న వాళ్లను నమ్మకాన్ని ఇంతగా దెబ్బతీయడం బాధ కలిగిస్తోం దన్నారు. ఇప్పటివరకు 100 మంది బాధితులు వచ్చారని, 76 మంది ఫిర్యాదు చేశారని ఆర్ఎం చెప్పారన్నారు. ఇంకా కొందరికి తెలిసుండదని, మీడియాలో చూడనటువంటి వాళ్లు, ఇంకా తమ డబ్బు, బంగారం భద్రంగా ఉందని అనుకుని ఉంటారని, తెలిసేకొలది రోజురోజుకు బాధితులు బయటకు వస్తున్నారని తెలిపారు. మొత్తం వ్యవహారాన్ని అనుమానం రాకుండా మూడేళ్లు మేనేజ్ చేశారంటే ఈ బ్రాంచ్‌లో కూడా వారికి సహకరించబట్టే సాధ్యమై ఉండొచ్చన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఏది ఏమైనా ఆధారాలున్న ప్రతిఒక్కరికీ నగదు చెల్లించమని ఐసీఐసీఐ ఉన్నతాధికారులు చెప్పారని ఆర్ఎం తెలిపారన్నారు. బ్యాంకుపై ఒత్తిడి తెచ్చి వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఇటువంటి మోసాలు జరిగినప్పుడు చిన్న, సన్న, మధ్య తరగతి ప్రజలు నష్టపోతారని, ఈ డబ్బులు రాకపోతే బండి ముందుకు కదల్లేదు కాబట్టి బ్యాంకు భరించాల్సిన అవసరం ఉందన్నారు. కేసును సీఐడీకి అప్పగిం చామని బ్యాంకు అధికారులు చెబుతున్నారని, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌తో తాను కూడా మాట్లాడతానని చెప్పారు. ఇది తప్పకుండా సీబీఐకి కూడా వెళ్లాల్సిన అవసరం ఉందని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఐసీఐసీఐలో జరిగిని మోసాలు, గోల్‌మాల్‌పై విచారణ జరపాలని కోరుతామన్నారు. ఎన్ని కోట్లు మోసం చేశారనేది కొద్దిరోజులుపోతే గాని తెలిసే అవకాశం లేదన్నారు. రూ.వందల కోట్లలో మోసానికి పాల్పడినట్లు తనకున్న సమాచారాన్ని బట్టి చెబుతున్నా నన్నారు. ఏదీ ఏమైనా బాధితులందరికీ ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా చెల్లింపులు జరిగే వరకు వారి పక్షాన తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## సహకరించకపోతే లైసెన్సులు రద్దు చేస్తాం : కమిషనర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** తడి పొడి చెత్తను వేర్వేరు చేసి రెండు బుట్టల విధానాన్ని పాటించి మున్సిపల్ వాహనానికి ఇచ్చి స్వచ్ఛ నరసరావుపేటకు సహకరించాలని పట్టణంలోని వ్యాపార, వర్తక వాణిజ్య, టీ షాపులు మరియు టిఫిన్ సెంటర్ నిర్వాహకులను మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు కోరారు. ఈ విషయాన్ని గత ఐదు రోజులనుండి మైక్ ద్వార పట్టణంలోని ప్రతి వీధికి తిరుగుతూ అనౌన్స్ మెంట్ చేస్తున్నామన్నారు. ఆలా సహకరించని వారి లైసెన్సులు రద్దు చేయటంతో పాటు మున్సిపల్ నిబంధనల ప్రకారం భారీ జరిమాన కూడ విదిస్థామని హెచ్చరించారు. బుధవారం పట్టణంలో పర్యటించిన అయన రోడ్డు మార్జిన్లో వున్నా ప్లాటిక్ కవర్స్, బాటిల్స్ మరియు కొమ్మలను వీలైనంత త్వరగా తొలగించాలని వార్డు పర్యావరణ కార్యదర్సులు మేస్త్రిలను ఆదేశించారు. అనంతరం కమిషనర్ జస్వంతరావు మాట్లాడుతూ పట్టణంలోని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు, టీ షాప్ నిర్వహకులు, టిఫిన్ సెంటర్, తోపుడు బండ్ల వారు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచు కోవాల్సిన బాధ్యత వారిదేనన్నారు. అయన వెంట పారిశుధ్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు వున్నారు.

## సరస్వతి దేవిగా అమ్మ వారు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక పాలపాడు రోడ్డులో వెంచేసియున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో వెంచేసియున్న శాంతిదుర్గ పరమేశ్వరి సమేత సాంబ సదాశివా దేవత ఆలయంలో ఏడవ రోజైన బుధవారం దసరా శరన్నవ రాత్రుల మహెూత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శాంతిదుర్గ పరమేశ్వరి అమ్మవారు సరస్వతి దేవి అలంకరలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు హరి స్వామి సరస్వతి దేవి అమ్మ వారికి ప్రత్యేకలు నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

# జగన్ రాక్షస పాలన అంతం సంతోషానికి గుర్తుగా ఈ దసరా వేడుకలు

- సుగాలీ ఆడపడుచులకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ దసరా కానుక
- సుగాలీ మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు





**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జగన్ రాక్షస పాలన అంతానికి గుర్తుగా ఈ దసరాను ప్రజలంతా ఎంతో సంతోషంతో చేసుకుంటున్నారనీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో జగన్ రాక్షస పాలనపోయి మళ్లీ చంద్రన్న పాలన, రామరాజ్యం వచ్చిందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండటానికి బాటలు వేస్తున్నామనీ ఆయన తెలిపారు. దసరా పండగను పురస్కరించుకుని వినుకొండ శివారులోని జీవి అతిథిగృహం వద్ద బుధవారం శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుగాలీ ఆడపడుచులకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చీరలు పంపిణీ చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో దసరా జరుపుకోవాలని చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఆగస్టు 15కి ఒక్కో పాఠశాలకు రూ.వందల్లో ఇచ్చారని, ఆ డబ్బులను ప్రజలను అడిగినా ఇస్తారని, చంద్రబాబు పాలన వచ్చిన తర్వాత పవన్‌కల్యాణ్ ఒక్కో పాఠశాలకు స్థాయిని బట్టి రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు ఇచ్చారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి తండాలో సిమెంట్ రహదారులు వేశామన్నారు. వెంకట్‌రెడ్డిపురం తండాకు తారురోడ్డు వేశామని, జగన్‌రెడ్డి పాలనలో ఎప్పుడైనా వేశారా అని ప్రశ్నించారు. వెంకట్‌రెడ్డిపురం తండా, లింగంగుంట్ల తండా, మాలపాడు తండా, చెంచుగుంట తండా, అనేక తండాలకు తారురోడ్లు వేశామన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రహదారులు కాదు కదా కనీసం గుంతలు పూడ్చలేకపోయారని ఎద్దేవా చేశారు. గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని వారం రోజుల్లో మొదలుపెడతామని, ప్రత్యేకంగా గ్రాంట్లు తీసుకొచ్చి కొత్త రహదారులు కూడా వేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తామని, ఇల్లు కట్టుకోవడానికి ఒక్కో పేదవాడికి రూ.4 లక్షలు అందిస్తామన్నారు . ఇంటి స్థలం లేనివారికి ఎన్టీఆర్ కాలనీలు వేసి 3 సెంట్ల స్థలాలు ఇస్తామన్నారు. రానున్న 6-7 ఏళ్లలో ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కలిశానని, తప్పకుండా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇంటింటికీ మంచినీళ్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చానని, ఇప్పటికే ఆవిషయం గురించి చంద్రబాబు, లోకేష్‌తో మాట్లాడానని, త్వరలోనే పవన్‌కల్యాణ్‌ను కలవబోతున్నానని, ఇంటింటికీ మంచినీళ్లు ఇవ్వడానికి కచ్చితంగా నిధులు తీసుకొస్తామని, రానున్న 3 ఏళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ వేసి మంచినీళ్లు ఇచ్చి ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు రావాలన్న, వారి భవిష్యత్తు బాగుండాలన్న చంద్రన్న చల్లని పాలన, ఎన్డీఏ పాలనను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్, ఉమ్మడి జిల్లాల జనసేన కన్వీనర్ నిశ్శంకర శ్రీనివాసరావు, బీజేపీ నాయకుడు మేడం రమేష్, బొల్లాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, టీడీపీ నాయకుడు హనుమాన్ నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, కోట నాయక్, పీవీ సురేష్‌బాబు, పత్తి పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఆస్తులు పరిరక్షిస్తాం : జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టీనా



### జిల్లా పరిషత్ విశ్రాంత భవన ప్రాంగణం ప్రారంభం

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా వెల్లడించారు.పట్టణంలో బుధవారం స్థల దాత కట్టమూరి నరసింహారావు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ ప్రాంగణానికి శిలాఫలకాన్ని స్థానిక శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో 2500 ఎకరాల జిల్లా పరిషత్తు భూములు ఉన్నాయని వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని తెలిపారు. గతంలో ఒక శాసనసభ్యుడు సత్తెనపల్లి లో ఉన్న స్థలాన్ని ఆక్రమించాలని చేసిన ప్రయత్నాన్ని తాను ఎదుర్కొన్నానని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా పరిషత్ భూములు కాపాడుతామని చెప్పారు .ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని తెలిపారు. స్థానిక శాసనసభ్యుడు కన్న లక్ష్మీనారాయణ సహకారంతో భూముల పరిరక్షణతో పాటు అభివృద్ధి చేస్తామని తెలిపారు. దివంగత మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మూడు కోట్ల ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్ లో నిర్మించారని తెలిపారు. కాగా మరో 30 లక్షలు గెస్ట్ హౌస్ కు కేటాయించాలని శాసనసభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ తెలుపగా త్వరగా ప్రతిపాదనలు తయారు చేయాలని జడ్పీ చైర్మన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఎలిమినేటి రామస్వామి డి ఈ శేఖర్ బాబు అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొత్తం 34 మండలాల్లో 25 వేల పైగా బిజెపి సభ్యత్వ నమోదు : అన్నం శ్రీనివాసరావు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ ఆఫీసులో బుధవారం జరిగిన పత్రిక సమావేశంలో చిలకలూరిపేట సభ్యత్వ ఇన్చార్జి మరియు రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు అన్న%శీ% శ్రీనివాసరావు మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో తేదీ నుండి దేశవ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వాల ప్రహస్థానంలో భాగంగా నరసరావుపేట పార్లమెంటు పల్నాడు జిల్లాలో మొత్తం 34 మండలాల్లో 25 వేల సభ్యత్వాలకు పైగా భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేరడం జరిగిందని అదేవిధంగా చిలకలూరిపేట నియోజకవర్గం చిలకలూరిపేట పట్టణంలో 6000కు పైగా ప్రాథమిక సభ్యత్వాలు పూర్తయ్యాయని నియోజకవర్గం మొత్తం ఎనిమిది వేలకు పైగా సభ్యత్వాలు జరిగినాయి అని తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ లో కూడా అత్యధిక ఓట్ల శాతంతో అతిపెద్ద పార్టీగా అవతరించిందని తెలియజేశారు ఈ పత్రిక సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు పట్టణ ఓబిసి అధ్యక్షులు కుప్పం కళ్యాణదుర్గారావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్ ఆఫీస్ సెక్రటరీ గుమ్మ బాలకృష్ణ ఓబీసీ సెక్రెటరీ జోలపురం వెంకటరాయుడుతదితరులు పాల్గొన్నారు

# యన్.ఈ.సీ లో ఘనంగా అంతరిక్ష ముగింపు వారోత్సవాలు





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఇస్రో వారు తమ కళాశాలలో ప్రపంచ అంతరిక్ష-2024 వారోత్సవాలు జరపటం తమకెంతో గర్వకారణమని నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు అన్నారు. స్థానిక యన్.ఈ.సీ కళాశాలలో ప్రపంచ అంతరిక్ష ముగింపు వారోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యమానికి యస్.డి.ఎస్.సీ షార్ చీఫ్ జనరల్ మేనేజర్ టీ.వి రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన వివిధ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశశపత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాధిపతులను కళాశాల చైర్మన్ వెంకట కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్ బాబు, వైస్ చైర్మన్ చక్రవర్తి, పుష్పవల్లిలు అభినందిచ్చారు.

## వైష్ణవి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ జ్ఞానసరస్వతి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని వినుకొండ వైపు వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రక్కన వెంచేసియున్నా శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయంలో ఆరవ వార్షిక దేవి శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు ఏడవ రోజైనా బుధవారం కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చివుకుల అన్నపూర్ణయ్య సిద్ధాంతి శ్రీ జ్ఞాన సరస్వతి దేవిని వైష్ణవి దేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై వైష్ణవి దేవిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు జ్ఞాన సరస్వతి దేవి అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ అన్నపుర్ణయ్య, ప్రెసిడెంట్ డాక్టర్ కంజుల జగన్మోహనరెడ్డి కోరారు.

## కంచేటి సాయిబాబుపై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేత



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో నియోజక వర్గ టిడిపి సీనియర్ నాయకులు కంచేటి సాయిబాబుపై పెట్టిన అక్రమ కేసులు కొట్టి వేస్తూ సత్తెనపల్లి ప్రిమిలనరి సివిల్ కోర్టు తీర్పును వెలువడి చేసింది, గతంలో పీడి యాక్ట్ కేసు కొట్టివేయగా నేడు అక్రమ మద్యం కేసులో సాక్షులను విచారించి, ఇటువంటి తప్పుడు కేసులు పెట్టడం పై తీవ్రంగా ఆక్షేపించి, బుధవారం కోర్టు అడిషనల్ సివిల్ జెడ్జ్ ప్రియదర్శిని కేసు కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దకూరపాడు సత్తెనపల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారాన్ని బుధవారం అందజేశారు.పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో, 75 త్యాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో , సత్తనపల్లి మండల పరిధిలోని ఫణిదం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ ,బాలింతలకు మాగులూరి ఫౌండేషన్ సభ్యులు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మాగులూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ముదావహం అని, వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొన్ని సంస్థలు గ్రామాలలో పేదలకు తమ సేవలను అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కృష్ణారావు కుంచనపల్లి కిరణ్ కొండవీటి ప్రసాద్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న షిరిడీలో కుంకుమ పూజ



**వినుకొండ మేజర్ న్యూస్:** “ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు శాంతి ఆశ్రమ ట్రస్ట్ వినుకొండ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రదాత నిత్య అన్నదాత పూజ శ్రీ హిమాలయ గురువు దివ్య ఆశీస్సులతో మండలం లోని విటమరాజు పల్లి సాయి బృందావనం (చిన్న షిరిడి)లో శ్రీదేవి శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ వారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు రాజశ్యామల యాగం , గురూజీ చేతుల మీదగ ప్రతిరోజు కుంకుమ పూజ , పూజ శ్రీ హిమాలయ గురువు బాబా తొమ్మిది రోజులపాటు ఈ సర్వలోక కళ్యాణం కొరకై మౌన దీక్షలో ఉంటారని ఏడవ రోజు బుధవారం ప్రత్యేక పూజలకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద స్వామి మహారాజ్ పాల్గొని ప్రవచనాలు అందజేశారనీ వార్తలు తెలిపారు. వారిని హిమాలయ గురూజీ దుశ్యాలవతో ఘనంగా సత్కరించి తాంబూలం దక్షిణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తొమ్మిది రోజులు తీర్థప్రసాద వితరణ ,విజయదశమి రోజున భారీ అన్నసంతర్పణ కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్టు సభ్యులు కనుగండ్ల అనంత కోటేశ్వరరావు పెండ్యాల మోహన్ రావు పెండ్యాల పుల్లారావు కాశి పప్పు రావురి సుధాకర్ తాతా రమేష్ మునిరెడ్డి జోగిపర్తి స్వామి సత్య సురేష్ జెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా ఎంఎస్ఎంఈల బలోపేతం

**-ఎంఎస్ఎంఈ డీసి ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్**




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల కనుగుణంగా చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎంఎస్ఎంఈ డేవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు అన్నారు. బుధవారం విజయవాడ ముత్యాలంపాడు లోని ఎంఎస్ఎంఈ కార్యాలయంలో క్లస్టర్ డైరెక్టర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకనుగుణంగా యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ రూపొందించి నిరుద్యోగ యువత ఆర్థిక స్వావలంభన సాధించే వరకు వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. క్లస్టర్ గ్రూప్ సభ్యులు తమ ఉత్పత్తులను త్వరగా ప్రారంభించి రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలు సందర్భాల్లో మాట్లాడారని గుర్తుచేశారు. ఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అందించే ప్రోత్సాహకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ నూతన సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నందని సలారియా మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ లకు మంజూరు చేసే ఆర్థిక ఋణాలు, అనుమతులన్నీ పారదర్శకంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. వివిధ రకాల క్లస్టర్లకు ప్రభుత్వం అందించే 90శాతం గ్రాంటును వినియోగించుకొని యువ పారిశ్రామి కవేత్తలు అభివృద్ధి సాధించాలని సూచించారు. తొలుత బాధ్యతలు స్వీకరించినసీఈఓ డాక్టర్ నందని సలారియాను ఛైర్మన్ శివశంకర్ , ఎంఎస్ఎంఈ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ఎంఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శన బాబు, ఎడి శ్రీనివాసరెడ్డి, ఎట రంగారావు, వివిధ క్లస్టర్ సభ్యులు,జిఏం డిఐసి సభ్యులు పాల్గొన్నారు.

## లింగాకర్షణ బుట్టల ఏర్పాటుపై అవగాహన



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మోర్జంపాడు గ్రామంలో రైతు సేవ కేంద్రం 1 రైతు సేవా కేంద్రం2 పరిధి లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారిని కే. రామమ్మ మాట్లాడుతూ ప్రతి పంటలో ఎకరానికి 6 నుంచి 8 వరకు పక్షిస్థావరాలు, లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా గులాబీ రంగు పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చని తెలిపారు. పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జి.మణిదీప్తి, షేక్ జానీ బాషా, గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## 75 తాళ్లూరు, బలుసుపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని బలుసు పాడు, 75 త్యాళ్లూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం పెదకూరపాడు వ్యవసాయ అధికారిని శాంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిలో రసం పీల్చుపురుగులు మరియు గులాబీ రంగు పురుగుల యాజమాన్యం గురించి తెలియజేశారు. మినుములో ఇనుప ధాతులోప నివారణకు అన్నభేది ఐదు గ్రాములు మరియు నిమ్మ ఉప్పు 0.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెనని తెలియజేశారు. అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ క్రోసూరు నందు పంట ఉత్పత్తులు నిల్వ చేసుకొనుటకు గోడౌన్ సదుపాయములు గురించి, బ్యాంకు లోన్ గురించి రఫీ తెలియజేశారు. యు. శ్రీ నిత్య, ఉద్యానాధికారి ఉద్యాన శాఖలో అమలవుతున్న వివిధ పథకాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు టి.రాహుల్, కే.సుచరిత, పవన్, బలుసుపాడు గ్రామ సర్పంచ్ నల్ల మేకల సాంబశివరావు, ఎంపీటీసీ రాయవరపు ఉమామహేశ్వరరావు, ఘంటా పాపయ్య, ఇరుకులపాటి అబ్బయ్య, భవనం జయరామిరెడ్డి, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులను తట్టుకునేలా వ్యవసాయ క్షేత్రాలు ఉండాలి

**ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి**



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామంలో ఆగస్టు 30, 31, 1వ తేదీలలో కురిసిన వర్షాలకు మునిగిన పత్తి పంట వ్యవసాయ క్షేత్రాలను జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి, రైతు సాధికార సంస్థ కమ్యూనికేషన్ తిమ్మటిక్ నుంచి విద్యాసాగర్, శివాజీ పట్నాయక్,నాగమణి మొదలగు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వ్యవసాయ క్షేత్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పత్తి పంటలో రసాయనిక వ్యవసాయ పత్తి పంటలో 5 అడుగుల విస్తీర్ణంలో రెండు పంట పొలాల్లో వ్యత్యాసం చూశామన్నారు. ప్రకృతి వ్యవసాయ పంటలో 53 మొక్కలు ఉన్నాయి రసాయన పంటలో 62 మొక్కలు ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయ పంటలో మొక్క కాండం పొడవు 5 అడుగులు, రసాయన పంటలో 3.5 అడుగు ఉంది. ప్రకృతి వ్యవసాయ పత్తి పంటలో వేరు వ్యవస్థ 18 అంగుళాలు , రసాయన పత్తి పంటలు 14.5 అంగుళాలు వేరు వ్యవస్థ ఉంది. ప్రకృతి వ్యవసాయ పంటలో పక్కవేర్లు 30 ఉన్నాయి, రసాయన పంటలో పక్కవేర్లు 17 మాత్రమే ఉన్నాయి. కావున రైతు సోదరులు అందరు కూడా రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో కూడా ఆ వైపరీత్యాలు తట్టుకునే శక్తి కొంతమేర ఎక్కువగా ఉంటుందని చెప్పడం జరిగింది.అదే విధంగా నందిగం జోష్న, రాయపూడి రామయ్య,రాయపూడి ఏసుపాదంపొలాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది %చీఫీూ% నందకుమార్, మాస్టర్ ట్రైనర్ మధుబాబు, ప్రకృతి వ్యవసాయ రైతులు అమూల్య, శంకర్, జ్యోస్నా, ఉదయ లక్ష్మి, మహబూబీ, పిచ్చయ్య, హనుమయ్య %డ% ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సత్తా చాటాలి

**- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని గెలిపించి కూటమి సత్తా చాటాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక ఎన్జీవో కాలనీలో ఎమ్మెల్సీ ఓట్లు నమోదు కార్యక్రమాని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎంతో అనుభవం కలిగిన నాయకుడన్నారు. అటువంటి వ్యక్తిని మనం గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.అందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి వార్డుల్లో, గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ,ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేయించుకోవాలని కోరారు. ఆ బాధ్యత ప్రతి ఎన్డీఏ కూటమి నాయకుడు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కావూరి శ్రీనివాసరావు, గుత్తావెంకటేశ్వర్లు, ఈదర శ్రీనివాసరావు బోడపాటి బ్రహ్మయ్య, వెలమ సాంబశివరావు, హనుమంతరావు, గోపు నరసింహారావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి అధికారులు కొమ్ము కాయడం తగదు - ఎమ్మెల్సీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రజ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ ప్రజా ప్రతినిధులు చెప్పినట్లు చిరుద్యోగులను తొలగించడం తగదని తొలగించిన ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అన్నారు. రాజకీయ వేధింపులు నేపథ్యంలో వేటుకు గురైన మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 10 రోజులు నుండి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని బుధవారం ఎమ్మెల్సీ కె.ఎస్ ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె.ఎస్ మాట్లాడుతూ తొలగించిన ఉద్యోగులను కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. యూనియన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు మాట్లాడారు. దీక్షలకు పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిలార్ మసూద్,ఎస్.డి రబ్బానీ, మున్సిపల్ ఉద్యోగులు బత్తుల నాగమల్లేశ్వరి, శివరాత్రి రమాదేవి, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ సైదా, పోలూరి రమణ, షేక్ మహబూబ్ సుభాని, షేక్ షైలు,అక్కి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలో దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని, స్థానిక 24వ వార్డ్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం నందు బుధవారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు వేదపండితులు పూర్ణకుంభంతో ఆహ్వానించడం జరిగింది, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివ రావు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టిడిపి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

**పోతురాజు, పోలేరమ్మవిగ్రహ ప్రతిష్ఠ**



కమ్మవారిపాలెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు పోతురాజు, పోలేరమ్మవిగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏర్పటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఏఓ శ్రీనివాసరెడ్డి




**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** మండలంలోని జానపాడు గ్రామములో పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో ముందుగా మండల వ్యవసాయ అధికారి, ఎన్. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల పథకాలు మరియు సేవలు అయినటువంటి పచ్చిరొట్ట విత్తనాల సరఫరా, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచుట, పంట నమోదు వలన ఉపయోగాలు మరియు పంటలబీమా గురించి వివరించడం జరిగింది. అలాగే, ఉద్యాన శాఖ వారు అందించే వివిధ రకాల పథకాలు అయినటువంటి హైబ్రిడ్ వెజిటేబుల్ ప్రొడక్షన్, హార్టికల్చర్ ఏరియా ఎక్స్పాన్షన్ ప్రోగ్రామ్ గురించి వివరించి, ఉద్యాన పంటల సాగుకు అందించే ప్రోత్సాహకాల గురించి వివరించారు. అలాగే, బిందు సేద్యం మరియు తుంపర సేద్యం పై ఉత్సాహం ఉన్న రైతులకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాలు సబ్సిడీలో అందిస్తారు అని కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాలకి వెళ్లి తమ పేర్లు నమోదు చేయించుకోవాలి అని తెలియజేశారు. ఎన్. వెంకట సాయిరామ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఎ ఎం సి) మాట్లాడుతూ రైతుబందు పథకం గురించి వివరించారు, గిట్టుబాటు ధర రాని యెడల రైతులు తమ పంటలను మార్కెట్ యార్డ్. గోదాములో నిల్వ ఉంచుకోవచ్చు అని, నామ మాత్రపు గోదాము అద్దె మరియు ఇన్సూరెన్స్ చార్జీలు వసూలు చేయబడును అని తెలియచేశారు. గ్రామసభ అనంతరం, క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. వరి పొలాలలో ఆకు చుట్టు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది కాబట్టి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా అజాడిరెక్టిన్ 10000 పీపీఎం, 200 మిల్లీ లీటర్ల/ఎకరానికి లేదా క్లోరిఫైరిఫాస్ 500ఎంఎల్/ ఎకరానికి లేదా కార్టాఫ్హైడ్రోక్లోరైడ్ 400గ్రాములు/ఎకరానికి పిచికారి చేసుకున్నట్లయితే ఆకు చుట్టు పురుగును కూడా నివారించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు చౌదర్ రెడ్డి, హనుమంతు నాయక్, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మాత అలంకార వైభోగం.. దర్శించిన కనులదే భాగ్యం

## త్రిశక్తి స్వరూపిణీ.. జ్ఞాన ప్రదాయిని

**రెంటచింతల, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రుల్లో భాగంగా మండలంలోని పలు ఆలయాలు, మండపాలలో కొలువైన అమ్మవారు బుధవారం సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అజ్ఞానమనే చీకటిని దూరం చేస్తూ విజ్ఞాన కాంతి కిరణాలను నిరంతరం వెదజల్లే జ్ఞాన ప్రదాయిని సరస్వతీ దేవి. సర్వవిద్యలకు, సకల శాస్త్రాలకు అధిదేవత ఆమె. బ్రహ్మాండ పురాణం ప్రకారం మాఘశుద్ధ పంచమి నాడు ఆవిర్భవించిన సరస్వతీ దేవిని శరన్నవరాత్రి పూజల్లో మూలా నక్షత్రం రోజున ప్రత్యేకంగా ఆరాధించటం ఆనవాయితీ. ఆదిశక్తిని మహాసరస్వతి రూపంలో భక్తులు కొలిచి పూజిస్తే వారికి విద్యా సంపద, ధన ధాన్యాలను ప్రసాదిస్తుందని విశ్వాసం. జ్ఞాన జ్యోతిని వెలిగించే అక్షరాన్ని ఆరాధించడమే సరస్వతీ పూజ. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, రామాలయం, చౌడేశ్వరి ఆలయం, ఉట్ల స్తంభాలు మండపం, పాల్వాయి జంక్షన్ లోని దుర్గగుడి, సత్రశాల లోని మల్లికార్జున ఆలయాల్లో అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనం





ఇచ్చారు. మూలా నక్షత్రం రోజున అమ్మవారు శ్వేత పద్మాన్ని అధిష్టించి వీణ,కమండలం, అక్షరమాలను ధరించి అభయ ముద్రతో విరాజిల్లే సరస్వతి దేవి అలంకరణను దర్శిం చిన భక్తజనం పరవశులయ్యారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడిలో భక్తులు తమ పిల్లలకు అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. అమ్మవారికి రెండు కేజీల వెండి తొడుగును ఓ భక్తుడు ఆలయానికి వితరణ చేశారు. ఆయా ఆలయాల్లో సరస్వతీ దేవికి షోడశోపచారలతో, అష్టోత్తర నామాలతో కుంకుమ పూజలు చేసి వడపప్పు, పానకం, అటుకులు, పరమాన్నం నైవేద్యంగా సమర్పించి చదువుల తల్లి కటాక్షంతో తమ చిన్నారులకు బుద్ధి వికాసం అనుగ్రహించాలని వాగ్దేవిని ఆరాధించారు.

## కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడమే వైసీపీ అధినేత జగన్ నైజం



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారని, సోషల్ మీడియా, తమ నీలిమీడియాలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి మండి పడ్డారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ 100 రోజుల పాలనలో ప్రజాభిమానం చూరగొని, వరద బాధితులకు అండగా నిలబడి సాయం అందించిన కూటమి ప్రభుత్వం పై విష వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. అబద్దాన్ని పదే పదే ప్రచారం చేసి నిజం చేయాలని.. గోబెల్స్ ప్రచారం చేస్తూ వైసీపీ అధినేత జగన్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. తన హయాంలో వైసీపీ రంగులు వేయడానికి రూ.3,000 కోట్లు దుబారా చేసిన విషయం జగన్‌కు గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు. కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకు పైసా ఖర్చు చేయకపోయినా రూ.23కోట్లు ఖర్చు చేశారని దుష్ప్రచారం చేయడం జగన్‌కే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

### మండల వ్యవసాయ అధికారి ఎం.అరుణ



**సత్తెనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని మాదల, ఇరుకుపాలెం గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయఅధికారి ఎం. అరుణ మాట్లాడుతూ ప్రత్తి లో గులాబీ రంగు పురుగు నివారణ గురించి వివరించారు, లింగా ఆకర్షణ బట్టలు వాడటం వలన గులాబీ రంగు పురుగు ఉధృతి తగ్గించవచ్చు, న్యాట్ మేట్ జల్ వాడటం వల్ల గులాబీ రంగు పురుగును నివారించుకోవచ్చు అని వివరి%శీ%చారు.తెల్ల దోమల నివారణ కు పసుపు రంగు అట్టలు ను వాడమని పేర్కొన్నారు. నేల లో సేంద్రియ కర్బణం పెంచుకోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్ వల్ల వచ్చే ఎఫెక్ట్స్ ను తగ్గించుకోవచ్చు అని తెలిపారు. అజోష్ ప్రిల్లుమ్ బ్యాక్టీరియా వాడటం వలన 40% ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. వారి ఆకుచుట్టు పురుగు మరియు సుడిధోమ ను గమనించడం జరిగింది. సుడి ధోమ ఉధృతి తగ్గించడానికి సుడి ధోమ ను గమనించిన వెంటనే పొలంలో ఉన్న నీరు ను వెళ్ళగట్టి 3 నుండి 4 రోజులు ఎండబెట్టాలి. మెటారిజియం స్ట్రైయిన్ 5 అనే సిలింద్రన్ని పిచికారి చేసినట్టు ఇటే ఈ సిలింద్రం సుడి ధోమ ను తిని బతుకుతాయి. కార్యక్రమంలో పశు వైద్యులు శ్రీ పుల్లా రెడ్డి, పశుసంవర్ధక శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కె. నరేష్, బి.వెంకట నారాయణ , మాదల గ్రామ నాయకులు టి.సైదుబాబు , రైతు నాయకులు ఆర్. నానయ్య, ఆర్.బసవయ్య, గ్రామ పెద్దలు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

- ఈ నెల 11న మాదిగ సంఘాలతో వర్గీకరణ అమలు చేయాలని దుర్గా మాతకు పూజలు
- మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. బుధవారం అరండటల్ పేటలోని తన కార్యాలయలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని తెలిపారు. వర్గీకరణ అంశం ముప్పై ఏళ్ళుగా పెండింగ్ లో ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వం కుల గణన చేసి కూడా వివరాలు ప్రజలకు వెల్లడించలేదని విమర్శించారు. గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ డేటాను వాడుకు%శీ%ది తప్ప ఎస్సీ ఉప కులాలకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చ లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో. ఎస్సీ కులాల జనాభా 86 లక్షలు ఉన్నారని అందులో మాల సామాజిక వర్గం ప్రజలు 44 లక్షలు ఉన్నారని వర్గీకరణ అమలు జరిగితే జనాభా దామాషా ప్రకారం వారికే అధిక ప్రయోజనం రిజర్వేషన్ల రూపంలో



జరుగుతుందని పూర్తి స్థాయి సమాచారంతో వివరించారు. ఈనెల 11న మాదిగ సంఘాలన్నీ వర్గీకరణ అమలు చేయాలని దుర్గా మాత పూజలు చేయనున్నాయని ఆయన ప్రకటించారు. వర్గీకరణ అంశం పై ఒక్క వైసిపి తప్ప అన్ని రాజకీయ పార్టీలు మద్దతునిస్తున్నాయని స్పష్టం చేశారు. గోడ మీద పిల్లి వాటంలా వైసిపి వ్యవహరిస్తూ ఎస్సీ ఉప కులాల మధ్య మనస్పర్ధలకు అవకాశమిస్తుందన్నారు. వర్గీకరణ అమలు కోసం త్వరలో రాష్ట్రగవర్నర్, మంత్రులు, అన్ని రాజకీయ పార్టీలను కలుస్తామని తెలిపారు.అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా అఖిల పక్ష సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. అధికారం కోల్పోయిన నిస్పృహలో వైసిపి రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుందని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎస్సీ కులాల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు మా దగ్గర కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైసిపి తప్ప అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి నాయకులు పినపాటి మోహన్ రావు, అత్తోట జోసఫ్, దాసరి జాన్ బాబు, హైకోర్టు న్యాయవాది గద్దం ఎలీషా, బిజెపి సీనియర్ నాయకులు కొండముది భగవాన్ దాస్, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు దర్శనపు శ్రీనివాస్, దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మామిడి సుదర్శన్ పరంగి సత్యరాజు, న్యాయవాది మానుకొండ వర్మ పాల్గొన్నారు.

## జున్నా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా అన్నదానం



**మాచర్ల మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం సొసైటీ కాలనీలోని మాతా అన్నపూర్ణేశ్వరి ఆలయంలో సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ జున్నా శ్రీనివాసరెడ్డి పద్మావతి దంపతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జున్నా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సుమారు పదిహేను సంవత్సరాలుగా మాచర్ల పట్టణంలోని అన్ని దేవాలయాల్లో దసరా పండుగకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఈ ఏడాది కూడా 13వ వార్డు కనకదుర్గ దేవాలయం,పత్తి ఫ్యాక్టరీ సాయిబాబా ఆలయాల్లో సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు అందజేయడంతో పాటు,సుమారు 600 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు,పూజా సామగ్రితో పాటు అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు.

## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు ఇస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు షేక్ యలవర్తిపాటి జై బున్ బి అన్నారు. బుధవారం ఉప సర్పంచుల వార్డ్ మెంబర్ శిక్షణ తరగతులలో ఆమె పాల్గొని ప్రసంగించారు ముందుగా. జ్యోతి ప్రజ్వలన, జాతీయ నాయకులకు పూలమాలలు వేసి వందనాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలో ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లకు మహిళలు భాగస్వామ్యం కావాలన్నారు. ఎంపీడీవో బి శ్రీనివాస్ రెడ్డి శిక్షణ తరగతుల ఉద్దేశాన్ని లక్ష్యాన్ని వివరించారు. ఈఓపిఆర్ డి ఏ.శ్రీనివాస్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పండ్లు పంపిణీచేసిన అరవిందబాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బరంపేట 33వ వార్డు లో ప్రత్యేక వైద్య పరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణీలకు బుధవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పండ్లు పంపిణీ చేశారు. పిహెచ్‌సిలో జరిగిన ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి వైద్యాధికారులు, వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మాత పోలేరమ్మ అమ్మవారి దేవాలయం నందు శ్రీ పోలేరమ్మ అమ్మవారు పోతురాజు స్వామివారు, విమాన శిఖరం మరియు సింహవాన ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి,తీర్థ ప్రసాదములు స్వీకరించిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య లకు సాదర స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు రామకృష్ణ, మాలెంపాటి సత్యనారాయణ, గడిపూడి పవన్ కుమార్, యలమంచిలి లీల ప్రసాద్, చాపలమడుగు రామారావు, చాపల మడుగు పృథ్వితదితరులు ఉన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి : ఎమ్మెల్సీలక్ష్మణరావు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వచ్చే ఏడాది జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని విద్యా వంతులు చైతన్య వంతంగా వ్యవహరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం లోని అన్నపూర్ణమ్మ హాస్పిటల్ కు సమీపంలో గల జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కేంద్రాన్ని ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ లు కలిసి ప్రారంభించారు. ఓటు హక్కు నమోదుకు కావాల్సిన ఫార్మ్ 18 యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.నమోదు ప్రక్రియకు సంబంధించి సూచనలు చేశారు.

## శ్రీ సరస్వతి దేవిని దర్శించుకున్న భక్తులు విద్యార్థులు.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు బుధవారం శ్రీ సరస్వతి దేవిగా భక్తులకి దర్శనమిచ్చారు. దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవిగా ఆలయ పూజారులు అలంకరించడంతో , భక్తులు మహిళలు విద్యార్థులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్ఆర్ఎంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్ జట్టుకు రోలింగ్ ట్రోఫీ




**మంగళగిరి మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు బుధవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఎస్ఆర్ఎం వర్సిటీలోని ఇంటర్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్ జట్టు విజేతగా నిలిచి ఓవరాల్ రోలింగ్ ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవార సాయంత్రం ఆడిటోరియంలో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత ఫిట్నెస్ ఇన్ఫ్లుయెన్సర్ నవీన్ చారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. వర్సిటీ పరిధిలోని స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ కు చెందిన 2247 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, డీన్లు డాక్టర్ సీవీ టామి, డాక్టర్ విష్ణుపథ్, సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి, పంకజ్ బల్వేరియాలు విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు.

## పలు దేవస్థానాల్లో అమ్మవారి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** దసర ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు అమ్మవారి జన్మ నక్షత్రం అయిన మూలా నక్షత్రంను పురస్కరించుకొని బుధవారం గుంటూరులోని శారదాంబ పీఠం,కాశీ అన్నపూర్ణేశ్వరి దేవస్థానం, శ్రీ శారద పరమేశ్వరి అమ్మవారి దేవాలయం,పట్నంబజార్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాల్లో అమ్మవారిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి దర్శించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి కృప ప్రతి ఒక్కరి మీద ఉండాలని,రాష్ట్ర ప్రజలు మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సిరి సంపదలు, సంతోషాలతో తుల తూగాలని,ఆ అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు.

## స్వానిధి ద్వారా చిరువ్యాపారులకు ఆర్థిక చేయూత

**గుంటూరు సిటి, మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి స్వానిధి ద్వారా చిరువ్యాపారులకు ఆర్థిక చేయూత అందుతుందని, గుంటూరు నగరంలోని వీధి వ్యాపారులను స్వానిధి వెబ్ సైట్ లో నమోదు చేయించాలని ఏపి మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఐఏఎస్ ఆర్.పి.లు, సిఎంఎంలను ఆదేశించారు. బుధవారం స్వానిధి సే సమృద్ధి వారోత్సవాల్లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో వీధి వ్యాపారులు, ఆర్.పి.లతో జరిగిన సమావేశంలో మెప్మా మిషన్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం స్వానిధి అమలు చేస్తుందని, స్వానిధిలో వీధి వ్యాపారులను నమోదు చేయడం ద్వారా వారికి 8 రకాల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఆర్.పి.లు తమ పరిధిలోని వీధి వ్యాపారులకు పథకంపై అవగాహన కల్గించి, ఈ నెల 7 నుండి 12 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో నమోదు చేయించాలని ఆదేశించారు. వీధి వ్యాపారులు తగిన డాక్యుమెంట్స్ తో స్వానిధిలో నమోదు కావడం ద్వారా వారికి తొలుత రూ.10 వేలు, సక్రమంగా చెల్లిస్తే తిరిగి రూ.20 వేలు, ఆ తర్వాత రూ.50 వేలు కూడా అతి తక్కువ వడ్డీ రేటుకి రుణాలను బ్యాంక్ లు అందిస్తాయని తెలిపారు. అలాగే డిజిటల్ పేమెంట్స్ ప్రోత్సహించడం ద్వారా ప్రతి నెల రూ.100 వరకు క్యాష్ బ్యాక్ వస్తుందన్నారు. కనుక పేదలుగా ఉండే వీధి వ్యాపారులను, వారి కుంటుంబ సభ్యులను స్వానిధి వెబ్ సైట్ లో నమోదు చేసి వారికి ఆర్థిక భరోసాని కల్పించడానికి మెప్మా సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిఎంసి పరిధిలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపితే తగిన తోడ్పాటుని అందిస్తామని తెలిపారు. సమావేశంలో మెప్మా పిడి (ఎఫ్ఏసి) టివి విజయలక్ష్మీ, జిఎంసి డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, ఉపా సెల్ పిఓ బాలాజీ బాష, సిడిపిఓ కృష్ణవేణి, బ్యాంక్ మేనేజర్లు, ఆర్.పి.లు, సిఎంఎంలు, సిఓలు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## నీటి యాజమాన్య పద్ధతి ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు...మండల వ్యవసాయ అధికారి డేగల వెంకటరామయ్య



**పొన్నూరు మేజర్ న్యూస్:** నీటి యాజమాన్య పద్ధతి ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు నని మండల వ్యవసాయ అధికారి డేగల వెంకటరామయ్య రైతులను సూచించారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం ములుగుదురు గ్రామంలో పొలం పిలుస్తుంది నిర్వహించడంజరిగినది. పార్లమెంట్ స్థాయిలో రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బోర్రు రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నూరు మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య మాట్లాడుతూ రైతు సోదరులకు వరి పైరుకు పటాసు వాడకం యొక్క ప్రయోజనాన్ని తెలియ చేశారు. వరి చిరు పొట్ట దశలో ప్రతి ఒక్కరూ ఎకరాకు 20 నుండి 25 కిలోలు పొటాష్ మరియు 25 నుండి 30 కిలోల యూరియా చల్లుకోవాలని ఆయన తెలియజేశారు.వరి సాగులో నీటి యొక్క యాజమాన్యం చాలా కీలక భూమిక పోషిస్తుంది. నాటు వేసిన దగ్గర నుండిచిరు పొట్ట దశ వరకు వరిలో నీరు ఆరుతడిలా అందించాలని తెలియజేశారు. దీనివల్ల పిలకల సంఖ్య అధికంగా పెరుగుతుంది. తద్వారా దిగుబడి పెరుగుతుంది.పటాస్ వాడకం ద్వారా చీడపీడల ఉధృతి మరియు తెగుళ్ళ ఉధృతి తగ్గుతుందన్నారు. తద్వారా వాటి నియంతనుకు అయ్యే ఖర్చును తగ్గించవచ్చు నన్నారు.రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బుర్రు రామారావు వ్యవసాయ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి డేగల వెంకటరామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది డివి సుబ్బారావు మరియు సింహాద్రి సురేష్ బాబు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థులు

### నేడు వర్సిటీ ఆవరణలో బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరవుతున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

**మంగళగిరి మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ విద్యార్థులు మరో సాహసోపేత యాత్రకు శ్రీకారం చుట్టారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు వీరు సన్నద్ధమయ్యారు. వీరితో పాటు పలువురు అధ్యాపకులు సైతం యాత్రలో పాల్గొంటున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు యూనివర్సిటీ ఆవరణలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్రను రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తొలిసారి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు బయలుదేరిన యూనివర్సిటీగా ఎస్ఆర్ఎం గుర్తింపు పొందుతుంది. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్రకు యూనివర్సిటీ నుంచి మొత్తం 18 మంది బయలుదేరుతున్నారు. నాలుగుల నెలల కిందటే వీరిని ఎంపిక చేసి అధిరోహణకు అవసరమైన అన్ని రకాల శిక్షణలు అందించారు. ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షకులను ఏర్పాటు చేశారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ను చేరుకునే క్రమంలో విద్యార్థులు మొత్తం 134 కిలోమీటర్ల మేర నడవాల్సి ఉంటుంది. 5600 మీటర్ల ఎత్తును అధిరోహించాల్సి ఉంటుంది. గురువారం ఉదయం యూనివర్సిటీకి విచ్చేస్తున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత




జెండా ఊపి విద్యార్థుల ఎవరెస్ట్ యాత్రను ప్రారంభించనున్నారు. ఉదయం 9 గంటలకు మంత్రి హాజరై యాత్రలో పాల్గొంటున్న వారికి ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన కిట్స్, మెడల్స్ను ప్రదానం చేస్తారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, సీఎల్ఎం డైరెక్టర్ అనూప్, ఎంటర్ ప్రెన్యూర్ డైరెక్టర్ సిద్ధార్థ శంకర్ త్రిపాఠీ తదితరులు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## బహుజనుల రాజకీయ దిక్సూచి మాన్యశ్రీ కాన్షీరామ్



**గుంటూరు మేజర్ న్యూస్:** మాన్యశ్రీ కాన్షిరాం బహుజనులకు రాజ్యాధికారం కోసం మహాత్మా జ్యోతి రావు పూలే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను భారతదేశంలో బహుజన సమాజ్ పార్టీ స్థాపించి అనగారిన వర్గాలకు రాజ్యాధికారం తీసుకొచ్చిన బహుజనులకు రాజకీయ దిక్సూచి అనిజాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు. మాన్యశ్రీ కాన్షిరాం 18వ వర్ధంతి సందర్భంగా ఏసీ కాలేజీ వద్ద గల కాన్సిరాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించడమైనది. భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ రాజకీయ ప్రాతినిత్యాన్ని కేవలం చేరిక సాధనగా కాకుండా పరివర్తనకు ఒక సాధనగా చేశారన్నారు. అణగారిన వర్గాలకు ముఖ్యంగా బీసీలకు కాన్షీరాం అధిక ప్రాధాన్యత ఇచ్చారు ఉత్తరప్రదేశ్లో మలయాం సింగ్ యాదవ్ ని సీఎం పీఠంపై కూర్చోబెట్టడం అందుకు తార్కాణం బహుజన అనే పదాన్ని మెజారిటీ అని బహుజన వర్గాలన్నింటినీ ఒకే రాజకీయ గొడవ క్రింద కు తీసుకురావాలని కాన్షీరామ్ ఆలోచనను ప్రతిబింబించింది.దేశ జనాభాలో గణనీయ భాగమైన బీసీలు చారిత్రాత్మకంగా సామాజిక రాజకీయ శ్రేణుల్లో వెనుకబడి ఉన్నారు కులం వ్యవస్థను నిర్మూలించడానికి నిజమైన మానవత్వాన్ని నిర్ధారించడానికి బీసీల సాధికారత కీలకమని కాన్షిరాం ఆనాడే గుర్తించటం గొప్ప విషయమని అన్నారు. దళిత మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొరబండి బాబురావు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ నాయకులు బి రత్నప్రసాద్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చంద్ర నాయక్ ప్రజా పక్షం న్యాయ పోరాట వేదిక ఎంఏ ఎస్ రహిమాన్ భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డా రాజేంద్రప్రసాద్ నాయీ బ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ సంఘం గుంటూరు అర్బన్ కమిటీ ఉపాధ్యక్షులు పెద్దప్రోలు శ్రీమన్నారాయణ

## ప్రయాణికుల భద్రత కే ప్రాధాన్యం: నూతన బస్ సర్వీస్ ప్రారంభోత్సవం లో నాదెండ్ల



**తెనాలి టౌన్ న్యూస్:** ప్రయాణికుల భద్రతకు ఆర్టీసి ప్రాధాన్యం ఇస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.బుధవారం తెనాలి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్సులను ప్రారంభించారు మరియు బస్టాండ్ ఆవరణలో నిర్మించిన సీసీ రోడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భముగా నాదెండ్ల మాట్లాడుతూ,ప్రయాణికుల సౌకర్యం కోసం నూతన సర్వీస్ లను ప్రారంభించటం జరిగిందని, అలాగే బస్ స్టాండ్ పరిసరాల్లో, పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రయానికులు కూడా సంస్థ కి సహకరించాలన్నారు. పలువురు ప్రయానికులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది కి సూచనలిచ్చారు.

## నేడు శ్రీ సాయి మహాద్వారం కలిశ ప్రతిష్ఠ

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానం లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి మహద్వారం కలిశ ప్రతిష్ట మహెూత్సవం గురువారం ఉదయం తొమ్మిది నెలలకు 9.30 లకు ఆవిష్కరణ మహెూత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు ఎడ్ల పాటి అశోక్ కుమార్,అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహెూత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులో పాల్గొంటారని తెలిపారు. దాతలకు సత్కారము అనంతరం అన్నసంతర్పణ జరుగుతుందన్నారు

## ఫిరంగిపురం తహశీల్దారుగా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరణ



**ఫిరంగిపురం మేజర్ న్యూస్** ఫిరంగిపురం మండలం నూతన తహశీల్దారుగా జె. ప్రసాదరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన ఫిరంగిపురం బదిలీ అయి బుధవారం కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు , గ్రామ సర్వేయర్లు వారి విధులలో అప్రమత్తముగా ఉండి పనులను, నివేదికలను సమయపాలన పాటించి త్వరితిగతిన నిర్వహించాలని సూచించారు. ఫిరంగిపురం తాసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేయుచున్న కె.రాజా రమేష్ మోహన్ నూతన తహసీల్దారు కి భాధ్యతలు అప్పచెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.